## కాలమ్ దాటని కథ

ఆ అమ్మాయి రోజూ టైపు నేర్చుకొంటుంది. ఆ అమ్మాయి టైపు అవరులోనే ఆ అబ్బాయి టైపు నేర్చుకొంటున్నాడు. ఎ ఎస్ డి ఎఫ్ — ; ఎల్ కె జె లతో మొదలు పెట్టి రోజూ ఓ గంట ప్రాక్టీసు చేసుకొంటున్నారు. ఎ నుంచి జడ్ దాకా వచ్చాయి అక్షరాలు. కానీ అబ్బాయి టైపు మిషన్‌లో ఎల్, ఒ అక్షరాలు పట్టంలేదు. ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ గారికి చెప్పాడు. ఆయన చాదస్తం పిసిని కొట్టు పిచ్చయ్య. "పర్వాలేదు ఆ అమ్మాయి మెషిన్‌లో ఆ రెండూ బాగా పడ్తాయి — ఆ అమ్మాయి ప్రాక్టీసు కాగానే నీవు ఓ పావుగంట ప్రాక్టీసు చేసుకో," అని సలహా ఇచ్చారు. అబ్బాయి అలాగేనని తలూపాడు.

మర్నాడు ఆ అబ్బాయి ఆ అమ్మాయి ప్రాక్టీసు అయ్యేదాకా ఎల్, ఒ కొట్టుక్కోవటానికి ఎదురు మాస్తున్నాడు. పాపం! దురదృష్టం! ఆ అమ్మాయి టైపు మిషనులో ఆ రోజునుంచే ఇ, వి అక్షరాలు పట్టంలేదు. ఎ నుంచి జడ్ దాకా చక్కగా రావలసినవి ఇ, వి అక్షరాలు రాక పోవటంతో అమ్మాయి చింతాక్రాంతిణే ఐ

## అదో టైపు

ప్రిన్సిపాల్ పిచ్చయ్య గారికి చెప్పింది. ఆయన మరలా వెర్రి మొగంవేసి ఆ అబ్బాయి టైపు మెషిన్ చూపిస్తూ "అతనికి ఎల్, ఒ పట్టంలేదు. నీ మిషన్ మీద అతను ఎల్, ఒ, అతని మిషన్ మీద నీవు ఇ, వి, లు కొట్టు కోండి, చెరో పావుగంట ఎక్కువగా—" అని సలహా పారేసి నిద్ర పోయాడు. ఆ ఇద్దరు పిల్లలూ తమకు కావలసిన అక్షరాలు ఎదుటివారి మిషన్లలో వెతుక్కొన్నారు.

అబ్బాయికి ఎల్, ఒ తేలికగానే దొరికాయి అమ్మాయి మిషన్ మీూద. కానీ అమ్మాయికి ఇ, వి అక్షరాలు ఎందుకు తనకు మిస్సయ్యాయో అంతుచిక్క లేదు.

తామిద్దరూ ఎందుకిట్లా చెరో పావుగంట ఒకరి మిషన్లు ఒకరు మార్చుకొని టైపు చేసుకోవాలో అర్థం కాలేదు.

ఓ అర్ధరాత్రి అబ్బాయి బుర్రలో తళుక్కున ఆలోచన మెరిసింది ప్రేమ అంతు చిక్కనిది. తన హృదయం నిర్మలమే. ఆడదాని హృదయం ఎప్పుడూ కమ్యూనిజనే. అందుకే ఇ, వి లు మారిపోయాయి. తన ఎల్, ఒ ఓకే. ఆమె ఇ, వి లని వి, ఇ లుగా చదవాలి అని కుమక్కున్నాడు. మర్నాడు సీట్లు మార్చుకొనే సమయాన అదే విషయాన్ని టైపు చేసి చూపించాడు. నాది ఎల్, ఒ. మీది ఇ, వి కాదు, వి, ఇ, అని ఆ అమ్మాయి ఆ నాల్గు అక్షరాలు చదివి సి గ్గు పడింది. తర్వాత పెళ్లిచేసుకున్నారు. పడ్డారు.

— ప్రసాదార్యా

కృష్ణశాస్త్రిగారి రచన జావళీ సంప్రదాయానికి చెందినదే అనుకోవచ్చు.

ఒక సంప్రదాయంగా 'జావళీ' రచనలు చేసి, పరిపుష్టి కూర్చిన రచయితల్లో కమ్మారు సోదరులు, ధర్మపురి సుబ్బారావు, పట్టాభిరామయ్య,దాసు శ్రీరాములు, తిరుపతి నారాయణ స్వామి, కరూరు దక్షిణామూర్తి (వీరి రచనలకు కరూరు దేవుడయ్య మెట్లుకూర్చారు) ప్రముఖంగా పేర్కొనదగినవారు.

1902 నుంచి 1968 వరకు ప్రచురితమైన పుస్తకాల నుంచి, కొందరు వ్యక్తులు నుంచి, గ్రామ ఫోను రికార్డుల నుంచి సేకరించి నూట తొమ్మిది జావళీలను శ్రీ ఎన్.సి. పార్థసారథి, శ్రీమతి ద్వారక పార్థసారథి 1980లో సంకలనం చేశారు. వీటిలో 69 జావళీలు స్వర సహితంగా వున్నాయి. 40 జావళీలు కేవలం సాహిత్య మాత్రంగానే వున్నాయి. అంటే, వీటికి మాత్రం 'గాన సంప్రదాయం' లభ్యం కాలేదన్న మాట.

గాయనులలో లలితాంగి, జయమ్మ, యానాది సోదరీమణులు, గౌరీ అమ్మాళ్, ధనకోటి అమ్మాళ్, బెంగుళూరు నాగరత్నమ్మ, వీణ ధనమ్మాళ్, గాయకులలో చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్లై జావళీలకు విశేష ప్రచారం కలిగించారు. వీణ ధనమ్మాళ్ మనుమడు శ్రీ టి. శంకరన్, శ్రీమతి రమారవి చేత 12 జావళీలను సంప్రదాయ బద్ధంగా గానం చేయించి, లఘు వివరణంతో 1983 ఆగస్టులో విజయవాడ ఆకాశవాణి కేంద్రం నుంచి ఒక కార్యక్రమం నిర్వహించారు.

కమ్మారు సోదర కవుల జావళీలు, దొరికిన వాటిలో సంఖ్యకు ఎక్కువ వున్నాయి. వారి ధోరణి ఇలా వుంటుంది.

పల్లవి: వానిజోలి నాకేలే ఇందుముఖిరో-
ఆ వనిత బోధనచే మైమరచే
అనుపల్లవి: మానినిరోవాని మమత లెందు బోయె
పూనిదాని యిలువిడిచి రాకయున్నాడిక...
చరణం: ఇంతిరో నినుబాయనని నాతో
ఎన్నో బూటకములు పలికెనే సంతసమెల్ల
నా బానకొసగి, నన్ను పంతముతో
మరుని పాలుచేసె నిక...... ......

దీనికి మరో రెండు చరణాలు ఇలాగే సాగుతాయి. వీరి జావళీలలో సాహిత్యపు నడక మామూలుగా చదవడానికి కూడా మంచి తూగుతో వుంటుంది.

ఈ సంప్రదాయంలో మకుటంలేని మహారాజు ధర్మపురి సుబ్బారావుగారు.

పల్లవి: నారీమణి నీకైనదిరా జారచోర —
మా నారీ మణి నీకైనదిరా...
అనుపల్లవి: ధీర వినరా శ్రీధర్మపురాధిప
— మా చక్కని నారీమణి...... ......

చరణం: మారు బల్కోరుగని
మానిని గదరా కామినీ
తారాధిప నీ బావ కాదనరె సరసకు......

ఇది రెండో చరణం. మొదటిదీ, మూడోదీ, మరో రెండు చరణాలున్నాయి. ఈయన జావళీల్లో విశేషం ఆకర్షణీయమైన మెట్లు. పైగా సాహిత్యంతో స్వరాక్షరాల వినికి, పాటకి కొత్త సొగసునిస్తుంది.

పేరు పేరునా చెప్పాలంటే, ప్రముఖుల రచనలు ఉదహరించినా చాలా గ్రంథం పెరుగుతుంది. కర్తలెవరో పేరు తెలియని చక్కని జావళీలు—

1. 'చారుమతి ఉపచారము లేటికే'
2. 'వద్దని నేనంటినిగా వాని జోలి నీకు'
3. 'మోడి జేసే వేళరా ఈడుకాడ'
4. 'మేరగాదు లేచిరారా ఏరా నా సామి'
5. 'జాణతనము మాటలుచాలునిలుపరా'

—వంటివి పదిహేడు దాకా వున్నాయి. కరూర్ శివరామయ్య ఇంగ్లీషు, తెలుగు కలగలుపు జావళీ మాత్రం ఇక్కడ ఉదహరిస్తాను. ఇది తమాషా ప్రయోగం.

పల్లవి: ఓ మై లవ్‌లీ **My Lovely**
లలనా! ఏలనే పొమ్మంటి
అనుపల్లవి: ఏమోయని యంటి—కామినీ
నిన్ను......

చరణం: కౌగిలింపు వేళ కాంత వాడినది
కపట మాటలని — కనుగొంటిని
చరణం: ఇటువంటి **Step - is it fit to take** సిట్ ఎవైల్ హియర్-
లెట్ మి కన్‌విన్స్‌యూ
చరణం: ఎవరి వద్దను **Don't be angry** శివరాముని పదముల బాడు
......

—జావళీ రచనా సంప్రదాయం అచ్చంగా దక్షిణదేశంలో పుట్టింది. సరదా సరదా శృంగార భావాలను చెప్పింది. దైవ సంబంధం, భక్తి సంబంధం దాదాపు ఈ జాతి రచనల్లో లేదనే చెప్పవచ్చు. (గరిమెళ్ల వెంకటేశ్వర దశావతార జావళీలు మాత్రం ఇందుకపవాదు కావచ్చు.)

"అగ్ని చల్లినా, అమృతం కురిసినా
అందం, ఆనందం దాని పరమావధి"

అని — ప్రసిద్ధ ఆధునిక కవి దేవరకొండ బాలగంగాధర తిలక్ కవిత్వ ప్రయోజనం గురించి సాధారణీకరించి చెప్పిన మాటలు 'జావళీ' విషయంలో ప్రత్యేకించి గమనించి అన్వయించుకో దగినవి.